# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**
**తేది: 13 జూన్, 2021.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్ధం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : ప్రభుత్వ రంగ విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రైవేటీకరించాలన్న కేంద్ర ప్రభుత్వ షరతులను నిర్ద్వంద్వంగా తిరస్కరించాలని కోరుతూ...**

**ఆర్యా!**

'విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కాము)లను ప్రైవేటీకరిస్తే 5 సంవత్సరాలు ప్రయివేటీకరణ కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అప్పు చేసుకోవచ్చు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జిఎస్‌డిపి)లో 0.5 శాతం అదనపు రుణం తీసుకునేందుకు షరతు విధించింది' కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఒత్తిడుల్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్ద్వంద్వంగా తిరస్కరించాలని కోరుతున్నాము.

ఈ ఏడాదినుండి 2025-26 నాటికి విద్యుత్ రంగంలో కేంద్రం ప్రవేశపెట్టిన సంస్కరణలను రాష్ట్ర ప్రభుత్వాలు అమలు కోసం కేంద్ర ప్రభుత్వం పెట్టిన షరతులు అత్యంత ప్రమాదకరమైనవి. డిస్కాముల ప్రైవేటీకరణతో వ్యవసాయ పంప్‌సెట్లకు మీటర్ల బిగింపు, సబ్సిడీల కుదింపు, తదితర షరతులు విధించడం ప్రజా వ్యతిరేక చర్య. కోవిడ్ కష్టాలతో ప్రజలు విలవిలలాడుతున్న సమయంలో రాయితీలను కత్తిరించాలనడం సహించరానిది. వేల కోట్ల రూపాయల ప్రజాధనంతో దశాబ్దాలపాటు నిర్మితమై, ప్రజలకు సేవలందిస్తున్న ప్రభుత్వరంగ డిస్కాములను కార్పొరేట్లకు కట్టబెట్టాలన్న మోడీ సర్కారు కుట్రలకు రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం అవకాశం ఇవ్వరాదు.

వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో కూరుకొని, అన్నదాతలు ఆత్మహత్యలు పాలవుతుంటే వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ సంపూర్ణంగా తీసివేయాలని చూడడం క్షతవ్యంగాదు. ప్రీపెయిడ్ మీటర్ల బిగింపు, దళితులు, గిరిజనులు, ఇతర బలహీన వర్గాలకిచ్చే విద్యుత్ రాయితీలు నగదు బదిలీ విధానంలోనే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని షరతు విధించడం దారుణం. ప్రభుత్వరంగ డిస్కాములను ప్రైవేటీకరిస్తే లేదా పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్య విధానాన్ని తీసుకొచ్చినా బోనస్ మార్కులు ఇస్తామనడంలోనే కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక వైఖరి స్పష్టమవుతోంది. రాష్ట్రంలోని మూడు డిస్కాముల భూములు, భవనాలు, సబ్‌స్టేషన్లు, యంత్ర పరికరాల ఇతర ఆస్తుల మార్కెట్ విలువ లక్షల కోట్ల రూపాయలు ఉండొచ్చని అంచనా. ఈ ప్రజా సంపదను కార్పొరేట్లకు అప్పగించి, విషమ షరతుల్ని అమలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం దాదాపు ఐదు వేల కోట్లు అదనపు రుణం తీసుకోవచ్చుననడం కేంద్రం తడి గుడ్డతో రాష్ట్రం గొంతు కోయడమే.

ఈ నేపథ్యంలో కేంద్రం విధించిన తాజా షరతులను తిరస్కరించాలని రాష్ట్రాల హక్కుల పరిరక్షణకు కట్టుబడి వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్నాం.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి